




డ్రెయిన్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 24వ డివిజన్ కల్లూరుపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీలంక కాలనీ, ఆర్.డి.టి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, గొలగమూడి రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు.డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రెన్ కాలువల నిర్మాణం పనులను కమిషనర్ పర్యవేక్షించారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.ఆర్.డి.టి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైను కాలువలు, విద్యుత్ విధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పన కోసం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులతో సంప్రదించి నిధులను భాగస్వామ్యం చేసుకునేలా ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.



"రేషన్ బియ్యం సరిహద్దులు దాటుతున్నాయి...ఓ డాన్ మూడు జిల్లాల్లో సరుకు తీసుకెళుతున్నారు..పేదల బియ్యం పందికొక్కులా మింగుతున్నారు." అంటూ టిడిపి నేతల నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బాంబు పేల్చారు...అధికారపార్టీకి చెందిన నాయకుడే ఈ బ్యాచ్‌కు లీడర్ అంటూ ఆరోపణలు చేశారు..దీంతో అధికార తెలుగుదేశం పార్టీ నేతల మధ్య కుమ్ములాట తారా స్థాయికి చేరింది...గత ప్రభుత్వంలో ఇసుక, రేషన్ బియ్యం, గ్రావెల్, అక్రమ రవాణా సాగింది... కూటమి ప్రభుత్వంలో అదే జరుగుతోంది..గతంలో నియోజకవర్గ స్థాయిలో ఒక్క మాఫియా టిడిపి అధికారంలోకి రాగానే ఆపార్టీ శాశ్వత సభ్యుత్వం రూ.1 లక్ష చెల్లించి పార్టీలో చేరినట్లు విమర్శలొస్తున్నాయి..మూడు జిల్లాలో మాఫియా డాన్‌గా నెల్లూరుకు చెందిన మంత్రికి అత్యంత అనుచరుడుగా ప్రచారం సాగుతోంది..ప్రభుత్వం ఈ విషయంలో స్పందించింది. ఆశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విచారణకు అదేశాలిచ్చారు..నేడు ఆశాఖ అధికారులతో రాజధాని వెళ్లారు..ఈ వ్యవహారం టిడిపికి తలనొప్పిగా మారింది..

రేషన్ మాఫియా డాన్ ఎవరు..?

- పౌరసరఫరా..ఇంటెలిజెన్స్ విచారణ
- ప్రతి నియోజకవర్గంలోనూ ఓ గ్యాంగ్
- రాజధానికి వ్యవహారం
- టిడిపి నేతల కుమ్ములాట

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రేషన్ బియ్యం అక్రమ రవాణా అధికారపార్టీ నేతలకు తలనొప్పిగా మారింది . ఉచిత ఇసుక, గ్రావెల్, మద్యం, గంజాయి, వంటివి యథేచ్ఛగా సరఫరా అవుతానే ఉన్నాయి. ఎప్పటి నుంచో సాగుతోన్న పిడిఎస్ బియ్యం మాఫియా భారీగా బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, సరిహద్దులు దాటిస్తోంది... నెల్లూరు కేంద్రంగా సాగుతోన్న ఈ మాఫియా జిల్లాంతా విస్తరించింది. ఇటీవల నెల్లూరు నగరంలో 1800 కిట్వాళ్లు తరలిస్తున్న ఐదు లారీలను సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్నారు. ఆత్మకూరుకు చెందిని ఓ అధికారపార్టీ నేత రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం ఇవ్వడంతో అధికారులు పట్టుకున్నారు.నెల్లూరు నగరానికి చెందిన టిడిపి నేతలే అధికారులకు సమాచారం ఇచ్చారని ప్రచారం సాగుతోంది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అనుచరుడైన అనంతసాగరంకు చెందిన వ్యక్తిగా ప్రచారం జరిగింది. పరీక్షలు నిర్వహించిన అధికారులు అందులో 900 క్వింటాళ్లు, రెండు లారీలు రేషన్ బియ్యంగా గుర్తించారు. మిగిలిన మూడు లారీలను అధికారులు విడుదల చేశారు. రెండు రోజుల క్రితం టిడిపి సీనియర్ నాయకులు, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆపార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అధికారపార్టీ నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణకు చెడ్డపేరు తీసుకొస్తున్నారంటూ విమర్శలు చేశారు. మూడు జిల్లాలకు నెల్లూరుకు చెందిన వ్యక్తి మాఫియా డాన్‌గా ఉన్నారని ఆరోపణలు చేశారు. గతంలో పార్టీ నేతల ఇసుక దందాను తానే పట్టించానని, ఇప్పుడు అవకాశం ఇస్తే రేషన్ బియ్యం మాఫియాను పట్టిస్తానంటూ బాంబు పేల్చారు. ఇప్పుడు ఆపార్టీలోఈ అంశం పెద్ద దుమారమే లేపుతోంది.



మంత్రి పి.నారాయణకు సన్నిహితులే ఈ దందాకు పాల్పడుతున్నారంటూ ప్రచారం సాగుతోంది. ఒక పేరు ఆపార్టీలో చక్కర్లు కొడుతోంది. ఓవైపు ఇసుక, మరో వైపు రేషన్ బియ్యం, ఇంకో వైపు గ్రావెల్ దందా అధికారపార్టీ మెడకు చుట్టుకుంటుంది. పార్టీకి చెడ్డపేరు తెస్తోన్న ఈ అంశాన్ని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పార్టీ అధినేతకు చెప్పకుండా నేరుగా మీడియాకు వెళ్లడంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడుతోంది...

నాడు వైసిపి..నేడు టిడిపి..!

పేదల రేషన్ బియ్యం మాఫియా చేతుల్లో పడి సరిహద్దులు దాటిపోతున్నాయి.. జిల్లా వ్యాపితంగా 7,21,524 రేషన్‌కార్డులున్నాయి. ఇటీవల స్మార్ట్ కార్డు పెట్టిన తరువాత అవి 7.18 లక్షలకు చేరాయి. ప్రతి నెలా సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం 1513 షాపుల ద్వార పేదలకు అందజేస్తున్నారు. 1 నుంచి 15 వతేదీ లోపు బియ్యం సరఫరా చేస్తుండగా అటు తరువాత రేషన్ మాఫియా తమ పని తాము చేస్తుంది. కిలో రూ.12 నుంచి రూ.15 వరకు కొనుగోలు చేస్తున్నారు. నెల్లూరు, . కందుకూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, సర్వేపల్లి ప్రతి నియోజక వర్గంలోనూ ఇందుకోసం ప్రత్యేక గ్యాంగ్‌లున్నాయి. గతంలో వీరంతా వైసిపిలో కొనసాగుతూ మాఫియా నడిపారు. టిడిపి అధికారంలోకి రావడంతో అంతా టిడిపి జెండా పట్టుకున్నారు. ఇటీవల పార్టీకి శాశ్వత సభ్యుతం రూ.1 లక్ష చెల్లించి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మాఫియా కావలి, అల్లీపురం, నవలాకులతోట, రైస్‌మిల్లుల్లో రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్నట్లు సమాచారం. ప్యాకింగ్ మార్పుచేసి, 25 కేజీలు బస్తాలుగా చేసి, చెన్నయ్, బెంగళూరుకు తరలిస్తున్నారు,. సన్నబియ్యంగా మార్పుచేసి ఇక్కడ షాపుల ద్వార అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరి ప్రజా ప్రతినిధులకు మాఫియా నెలమాముళ్లు అందజేస్తుందనే ప్రచారం ఉంది. గత ప్రభుత్వంలో ఉన్న దందా నేడు కొనసాగుతూనే ఉంది. ఈ విషయాన్ని అధికారపార్టీనేతలు బహిర్గతం చేయడంతో ఇప్పుడు నేతలు బుజాలు తడుముకుంటున్నారు..

ప్రభుత్వం సీరియస్.. నేడు అధికారులు రాజధానికి..!

రేషన్ బియ్యం మాఫియా విషయం కూటమి ప్రభుత్వంలో కుంపటి పెడుతోంది. జిల్లాలో జరుగుతోన్న దందా విషయమై ఆశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సీరియస్ అయినట్లు తెలిసింది. ఏం జరిగింది.. ఎవరు కారణం..ఎం చేయాలనే విషయాలను పౌరసరఫరా అధికారులను వివరణ అడిగారు. నేడు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు ప్రభుత్వం ఇంటలిజెన్స్ విచారణ చేశారు. టిడిపిలో ఎవరు దందాకు పాల్పడు తున్నారు. ఎక్కడ నుంచి రవాణా జరుగుతుంది. అనే విషయాలపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఉండడంతో ఎదొక నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది.



పేద ముస్లిములకు షాదీ మంజిల్

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్

నిరుపేద ముస్లిం కుటుంబాలు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు షాదీ మంజిల్ లో సౌకర్యాలు మెరుగుపరుస్తామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగరంలోని కోటమిట్ట షాదీ మంజిల్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో కలిసి అజీజ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ షాదీ మంజిల్ లో కనీస అవసరాలు ఏర్పాటు చేసి అతి తక్కువ ధరకే 11,500 లకే ముస్లింలకు వివాహాది, శుభకార్యాలకు అందిస్తామని తెలిపారు. డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, జాఫర్ షరీఫ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :పెరమన ప్రాంతంలో గత నెల చోటు చేసుకున్న టిప్పరు ప్రమాదంలో మరణించి 7 మంది కుటుంబ సభ్యులకు (ఒకొక్క కుటుంబానికి రూ. 2 లక్షల 30 వేలు) టిప్పరు యజమాని రవీంద్రరెడ్డి ఆరిథక సాయంగా బ్యాంకు బాడ్లు అందజేశారు. మంగళవారం నగరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నగర కార్యవర్గ సభ్యులు కాయంబు శ్రీనివాసుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఇండియన్ ఓవర్‌సెస్ బ్యాంకుకు సంబంధించిన బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ టిప్పరు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించే క్రమంలో ఆవాహన యజమాని ఆరిథక సాయం అందజేశారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం మృతుల కుటుంబాలకు నేటి వరకు జిల్లా అధికార యంత్రాంగం అందజేయ లేదన్నారు. వెంటనే స్పందించి కూటమి ప్రభుత్వం ప్రకటించిన పరి హారాన్ని బాధిత కుటుంబాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జూదాల సుధాకర్ . సంపూర్ణమ్మ,అరవ కుమార్, వెంకటేశ్వర్లు, బాబు , డివైఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఆర్థిక సాయం బాండ్లు అందజేస్తున్న నాయకులు

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - నెల్లూరు :భవిష్యత్ తరాల మనుగడకు ఆడబిడ్డలను కాపాడుకోవడం అందరి బాధ్యత అనికలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఈనెల 11న జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని డికెడబ్ల్యు కళాశాల నుంచి కెవిఆర్ పెట్రోలు బంకు మీదుగా చేపట్టారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఒక ఇంట్లో ఆడబిడ్డ చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా అభివద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్ల ఇంటి వెలుగు అని, ఆమె అనుకుంటే ఏద్కైనా సాధించగలదని, కుటుంబం కోసం ఆమె చేసే త్యాగం మరెవ్వరూ చేయలేరని మహిళల ఔన్యత్యాన్ని, ప్రతిభాపాఠవాలను కొనియాడారు. ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ బి. సుజాత, బాలల సంరక్షణ అధికారి సురేష్, ఇంటర్ మీడి యట్ ప్రాంతీయ అధికారి వరప్రసాద్, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

కాపు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు :సీనియర్ కాపు నాయకులు ఆమంచి స్వాములు, ఏలూరి ప్రసాద్, దాసరి రాము, అమ్మ శ్రీనివాస్, లక్ష్మణ రావు,రాయల్ పీపుల్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్,విఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు గుంటూరు ఉదయ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుడ్లూరు మండలం దారకానిపాడు వద్ద కారుతో ఢీకొట్టి గాయపడి చికిత్స పొందుతున్న తిరుమలశెట్టి భార్గవ్,పవన్‌లను మంగళవారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. దోషులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కందుకూరు ఎంఎల్ఎ నాగేశ్వరరావు ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పోలీసుల్ని ప్రభావతం చేస్తున్నాడని తెలిసిందని అవసరమైతే చలో కందుకూరు చేపట్టి అక్కడ ర్యాలీలు నిర్వహిస్తామని కాపు నాయకుల హెచ్చరించారు. కాపు నాయకులు ఆమంచి స్వాములు,రామిశెట్టి వంశీకష్ణ ,దాసరి రాము, బాలకష్ణ ఉన్నారు.

అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలంలో అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని గుడ్లూరు సిఐ మంగారావు , గుడ్లూరు ఎస్ఐ వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక పోలీస్టేషన్‌లో విలేకరులు సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఫార్మాలిటీ కోసం కేవలం నలుగురు టపాసులు అమ్ముకునేందుకు అను మతులు తీసుకుని 15 నుంచి 20 మంది టపాసులు వ్యాపారాలు చేస్తున్నారని అనుమతులు తీసుకోకుండా అమ్మకాలు సాగించే వరపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు

విఆర్ఎల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు :గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరింష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విజయవాడలో ఈనెల 15న తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కందుకూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు జి రమేష్ పిలుపునిచ్చారు. 8 సంవత్సరాలనుండి ఒక్కరూపాయి కూడా జీతం పెరగని వ్యవస్థఏదైనా ఉందంటే అది విఆర్ వ్యవస్తామాత్రమేనని తెలిపారు. బ్రిటీషు కాలం నుంచి రెవెన్యూ డిపార్ట్మెంట్ పని చేస్తున్నా కాలా నుగుణంగా పేర్లు మారుస్తున్నారే తప్ప వారి జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు. విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలన్నారు.



జి రమేష్, సిఐటియు నాయకులు

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రాం తీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు ఆర్‌టిఓ కార్యాలయములో ఆటో డ్రైవర్‌లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా ప్రాంతీయ రవాణా శాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ ఆటో డ్రైవర్స్‌కు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సి జాగ్రత్తలు, వాహనములలో ఉంచు కోవాల్సిన ధ్రువీకరణ పత్రాల గురించి తెలియచేస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలని తెలిపారు.



వాటర్ క్యాన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కీ.శే.గుర్రం మాలకొండయ్య జ్ఞాపకార్థం కుమారుడు హరిప్రసాద్, సరస్వతి, శ్రీకామాక్షి కావ్య ప్రొవిజన్స్ సమోసా శివల సహకారంతో చుండిలోని ప్రభుత్వ పాఠశాలకు మూడు కూలింగ్ వాటర్ క్యాన్లను అందజేశారు. కనిశెట్టి సుధాకర్ రావు మాట్లాడారు. సొసైటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యా సామాగ్రిని,నాలుగు నెలలుగా వాటర్ క్యాన్స్ ను వారి సంస్థ ద్వారా అందిస్తున్నార న్నారు.దాతలు ముందుకు వస్తే కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్స్ అందజేస్తారన్నారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సెక్రటరీ పబ్బిశెట్టి వెంకట సురేష్,సభ్యులు కోట వెంకటేశ్వర్లు, గోనుగుంట చంద్ర, గుర్రం రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా, రాత్రి పూట వాహనాల తనిఖీని తీవ్రతరం చేసి, రౌడీయిజం, దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాల నిర్మూలించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయుటకు నాకా బంది నిర్వహించాలని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా సోమవారం రాత్రి 11.00 గంటల నుండి రాత్రి 1.00 గంట వరకు అన్ని కూడళ్ల.. హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో నాకా బంది నిర్వహించి, విస్తతంగా వాహనాల తనిఖీ చేపట్టగా, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం, నాలుగు కాళ్ళ మండపం వద్ద, నెల్లూరు బ్యారేజ్ వద్ద, మెడికవర్ హాస్పిటల్, బుజ బుజ నెల్లూరు, అయ్యప్ప గుడి సెంటర్, కరెంట్ ఆఫీస్, ఆర్‌టిసి బస్టాండ్,విఆర్‌సి సెంటర్ తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీని స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 52 ప్రదేశాలలో 1580 వాహనాలు తనిఖీ చేసి, ఓపెన్ డ్రింకింగ్-52 కేసులు 52 మందిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ 17 కేసులు 17 మందిపై, 3-వాహనాలు సీజ్ చేసి, ఎం.వి.యాక్ట్ కేసులు 179 నమోదు,రూ.58,795/- జరిమానా విధించారు. సిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రౌడీ షీటర్లు అనుమానాస్పద వ్యక్తుల చర్యలపై నిఘా తీవ్రతరం చేయాలని, అర్ధరాత్రి వేళలో ప్రత్యేకంగా టౌన్ పరిధిలో రౌడీయిజం, దౌర్జన్యాలను నిర్మూలనకు వాహనాల తనిఖీ చేపట్టి సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు.



పర్యవేక్షిస్తున్న ఎస్‌పి అజిత నూజెండ్ల..



హెచ్‌ఐవి నివారణపై అవగాహన

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నివారణ, భూ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలోహెచ్.ఐ.వి, ఎయిడ్స్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .పాఠశాల ప్రధానోపాధ్యా యుడు పి. శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. హెచ్ ఐ వి, ఎయిడ్స్, డ్రగ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఓ. శ్రీనివాసులు , ఏ యన్ యం శ్రీలక్ష్మీ , పద్మావతి, ఆశ వర్కర్స్, లింక్ వర్కర్ పందిటి మహేష్, పి హెచ్ యన్, వి సీతారాములుఉన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం సిడిపిఒ ఉషారాణి ఆదేశాలు మేరకు మండలంలోని శ్రీరంగరాజాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ ప్రభావతి, రేవతి. అపర్ణ. వరమ్మ. అనిత పాల్గన్నారు.

శ్రీనగర్ కాలనీలో.. కందుకూరు ప్రాజెక్టు అర్బన్ బి సెక్టార్‌లోని శ్రీరామ్ నగర్ అంగనవాడి కేంద్రంలో సి డి పి ఓ కే ఉష రాణి ఆదేశాల మేరకు ఎనిమిదివ పోషణ మాహ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సూపర్ వైసర్ లక్ష్మి దేవి పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త పి ఝాన్సీ రాణి, ఆయా ఎస్ పద్మ, ఎఎన్ఎం ఆశా వర్కర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉలవపాడు : మండల పరిధి భీమవరం సచివాలయం పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం పోషణ్ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఒ డి. మాధవిలత పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు నూనె, చక్కెర తగ్గించి వాడుకోవాలని ఒక జాగ్రత్తలు, సూచనలు కల్పించారు. సూపర్వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



కందుకూరులెఓ..

దూషించినవారిపై చర్యలు తీసుకోవాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-కందుకూరు : అయ్యన్నను కులం పేరుతో దూషించి భౌతిక దాడికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కందుకూరు పట్టణ ఎస్.ఐ పులి శివనాగరాజుకు ఫిర్యాదు చేయగా దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా దళితులపై ధాడులు జరిగినప్పుడు స్పందించే తీరు చాలా బాధాకరంగా ఉంది.వైసిపి కందుకూరు నియోజక వర్గ కార్యాలయంలో ఈనె 7 న నియోజకవర్గ ఇన్‌ఛార్జిస బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలోనే పార్టీ మీటింగ్ లో తన సొంత కులానికి చెందినవారు కులం పేరుతో దూషించి ధాడికి ప్రయత్నం చేసిన సంఘటన తన సమక్షంలో జరిగిందని, పార్టీలో ఉన్న కార్యకర్తకు అన్యాయం జరిగినప్పుడు ఖండించి సమస్యను పరిష్కరించే బాధ్యత నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్‌పై ఉందన్నారు.. అయ్యన్నను దుర్భాషలాడి దాడికి ప్రయత్నం చేసిన మల్లె బోయిన రామారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కో - కన్వీనర్ అత్యాల శరత్ మాదిగ, కందుకూరు నియోజక వర్గ ఇన్చార్జి గౌడపేరు కష్ణ,కొండపి నియోజకవర్గ ఇన్చార్జి రేణమాల మాధవ్,కందుకూరు మండల అధ్యక్షులు గౌడపేరు మహేష్, రావినూతల వెంకటేష్,ముట్లూరి మోజేషే, పోణుగోటి ఉదయకుమార్,సూరపోగు మోజేష్,బుడంగుంట్ల మనోహర్,ఇజ్రాయేల్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

చిరు వ్యాపారులకు స్థలం చూపాలి : సిఐటియు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిఐటియు సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి సిఐటియు పట్టణ అధ్యక్షుడు జీ రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి సల్మా మాట్లాడుతూ రోడ్డు మార్జిన్‌లో బంకులు పెట్టుకుని చాలా మంది పేదలు జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా బంకులు పెట్టుకుని జీవనం సాగించేందుకు వేరే స్థలం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డిసెంబర్‌లో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 25న సాయంత్ర కందుకూరు ఆర్డీవో ఆఫీస్ వెనుక ఉన్న శ్రీ దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిఐటియు విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందనాన్రు. ఉద్యోగ, కార్మికులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పట్టణ కమిటీ సభ్యులు వి శరత్ ,ఎస్సే గౌస్ పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య చెత్త..అవస్థల్లో ప్రజలు..

మురుగు కూపంగా జీ ప్లస్ త్రీ ఇళ్ల పరిసరాలు



కందుకూరు జీ ప్లస్ త్రీ ఇళ్ల వద్ద పోసిన చెత్త

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం జి ప్లస్ త్రీ ఇళ్ల వద్ద పెద్ద ఎత్తున చెత్తను వేయడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారింది. కందుకూరు పట్టణంలోని గుర్రం వారి పాలెం వద్ద మున్సిపల్ డంపింగ్ యార్డ్ ఉంది.పట్టణంలోని చెత్త మొత్తం అక్కడ పోస్తారు. పట్టణంలో నిత్యం సేకరించే చెత్తను గత 20 సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ లో పోయడంతో పూర్తిగా నిండిపోయింది. చెత్త వేయడం కష్టంగా మారింది. డంపింగ్ యార్డ్ ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. డంపింగ్ యార్డ్ లోని వ్యర్థాలు దుర్వాసన రావడంతో పాటు ఆకతాయిలు చెత్తను తగలబెట్టడంతో అక్కడి పొగ మొత్తం నివాస ప్రాంతాలకు చేరి తీవ్ర ఇబ్బందికరంగా తయారైంది. ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యను మున్సిపల్ అధికారులతో పాటు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను అక్కడి నుండి తరలించాలని నిర్ణయించారు. డంపింగ్ యార్డ్ లో తరలించిన చెత్తను తీసుకువచ్చి ప్రజల నివసిస్తున్న జి ప్లస్ త్రీ ఇళ్లవద్ద లారీలు కొద్దీ పోయడం ప్రారంభించారు. దుర్వాసనతో పాటు కాలుష్యం తమకు ఇబ్బందికరంగా మారిందని ఆ ప్రాంత ప్రజలు చెత్త లారీలను కొద్ది రోజుల క్రితం అడ్డుకున్నారు. అప్పటి నుంచి చెత్తను అక్కడ పోయడం నిలిపివేశారు. మళ్లీ తిరిగి నాలుగు రోజులుగా పెద్ద పెద్ద టిప్పర్లలో తెచ్చి జి ప్లస్ త్రీ ఇళ్ల వద్ద పోస్తున్నారు. ప్రజలు ఇక్కడ పోయొద్దని కోరుతున్నారు. ఎంత కాలంగా డంపింగ్ యార్డ్ లో నిల్వ ఉండి కంపు కొడుతున్న చెత్తను తెచ్చి తాము నివసించే ప్రాంతాలలో పోయడం ఇబ్బందిగా ఉందని ప్రజలు అంటున్నారు. పెద్దపెద్ద టిప్పర్లలో చెత్తను తెచ్చి పోయడం వల్ల గడ్డంవారికొష్టాలు కు పోయే రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు చెప్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి జి ప్లస్ చెత్తను పోయకుండా ఆపాలని కోరుతున్నారు.



టిప్పర్లలో తెస్తున్న చెత్త ఇది

జీఎస్‌టిపై అవగాహన



ప్రజాశక్తి-ఉదయగిరి : మధ్యతరగతి ప్రజల జీవన విధానాన్ని ఆనందంగా చేసేందుకు జీఎస్‌టిలో పెను మార్పులు తీసుకువచ్చిన పిఎం నిఎంకు ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి వైస్ చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణ బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన సూపర్ జీఎస్‌టిపై అవగాహన కల్పించారు. అనంతరం పలు దుకాణాల వద్ద సూపర్ జీఎస్‌టి తగ్గిన ధరల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుల చింతల బోయిన బయ్యన్న అధ్యక్షతన సూపర్ జీఎస్‌టి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మధ్యతరగతి ప్రజలు అధిక ధరలకు కొనుగోలు చేయకుండా సూపర్ జీఎస్‌టి ద్వారా అన్ని రకాల వస్తువులపై 20 శాతం ఉన్న జీఎస్‌టిని 15 శాతం తగ్గించి ప్రతినెలా వినియోగదారుని కుటుంబానికి రూ.5వేల నుండి రూ.12 వేలు ఆదా అయ్యేవిధంగా పెనుమార్పులు తీసుకువచ్చిన ఘనత ప్రధాని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కిందని వివరించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్‌బాష, మాజీ ఎఎంసి డైరెక్టర్ మండల కన్వీనర్ బొల్లా నరసింహులు, నాయకులు నల్లిపోగు నరసింహులు, ఓబుల్ రెడ్డి, వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

సమాధులు ధ్వంసం



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఉన్న ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డ్రెయినేజీ వాటర్‌ను దళితుల సమాధులలోకి వదిలినందుకు పెద్దల జ్ఞాపకాల సమాధులు నాశనం చేశారని కడనూతల గ్రామవాసి రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడనూతల గ్రామం దళితవాడ పక్కనే ఉన్న ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రయినేజీ వాటర్‌ను వెనక నుండి సమాధుల్లోకి వదులుతున్నారు. మురుగునీరు సమాధుల్లోకి వదలడంతో పెద్దలను పూడ్చిన సమాధులు కనుమరుగైపోయాయని, సిమెంటు రాళ్లతో కట్టిన సమాధులు మాత్రమే అక్కడ కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యను హ్యూమన్ రైట్స్ వారికి తెలపడంతో మంగళవారం హ్యూమన్ రైట్స్ వారు వచ్చి ఆర్‌ఎస్‌ఆర్ యాజమాన్యంతో మాట్లాడుతున్నారని తెలిపారు. దళితులను అని చిన్న చూపుతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా వాళ్ళు ప్రవర్తిస్తున్నారని, అడిగిన వారిపై దౌర్జన్యాలు దాడులు చేస్తున్నారని, సమస్యను జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కడనూతల గ్రామస్తులు కోరుతున్నారన్నారు.

పలుచోట్ల బాలికల దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-జలదంకి : జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.హరిప్రసాద్ అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11వ తేదీన జరుపుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో బాలికా సంరక్షణ, లింగ సమానత్వం, భేటీ బచావో భేటీ పడావో మొదలగు, అంశములపై బాలికలకు అవగాహన కల్పిస్తూ, గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అందుకు ప్రోత్సహించిన వారికి, నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి జరిమానా, జైలు శిక్ష పడుతుందని అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో శక్తివంతులు అయితేనే దేశం పురోగతి సాధిస్తుందని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ కే.వింధ్యావళి, ఫిజిక్స్ టీచర్ సిహెచ్.విజయలక్ష్మి, బయాలజీ టీచర్ సిహెచ్.దయాకర్, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్తలు వాసుదేవరావు, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు సుజాత, మానస తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలికలు అందరితో నినాదాలు పలికిస్తూ ర్యాలీ నిర్వహించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరు హైస్కూల్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ బాలికలు చదువులో ముందుండి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. బాలికల జీవితాల్లో మార్పు రావాలంటే కేవలం చదువు ఒక్కటే అని అన్నారు. నేటి టెక్నాలజీ కాలంలో ఆడపిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆడ పిల్లలే ఇంటికి అందం అన్నారు. కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ అలంపాటి వెంకటేశ్వర్లు రెడ్డి, పీడీ టీచర్ గౌరిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కాకురూ నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనారు.

పోషకాహారంతో ఆరోగ్యం



ప్రజాశక్తి-కావలి : సమాజంలో పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సభ్యులు ముడిగండ్ల మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంగాయగారిపాలెం లో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు సందర్భంగా ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషక ఆహారంపై అవగాహన సదస్సును నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు రక్తహీనతను అధిగమించి, వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవించడానికి పోషక ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుభాషిణి మాట్లాడుతూ గర్భిణులు ప్రత్యేకంగా మాంసాకృతులు ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు అధికంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీకళ, పద్మ కుమారి పౌష్టిక ఆహార వంటలను ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం. ఎం భాగ్యలక్ష్మి, మహిళా సంరక్షణ అధికారి ఎస్ డి రహంతునిస్సా, సచివాలయం సిబ్బంది మన్మధకుమార్, జయతేజ, రఘు దీప్ కుమార్, 6వ వార్డుకి పెద్దలు టి రమణయ్య, జై ప్రసాద్, సోషల్ వర్కర్ సింగమనేని మధు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

కోఆర్డినేటర్‌కు సన్మానం



ప్రజాశక్తి-కావలి : నెల్లూరు రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్‌గా కావలి నుంచి తొలిసారిగా ఎంపికైన నిస్వార్ధసేవకుడు, ప్రచార రహిత సామాజిక కార్యకర్త, వైద్య సేవకుడు కలికి శ్రహరి రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జయప్రతాప్ రెడ్డి, బిసి ఐక్యత భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్, శ్రీకాంత్, చిన్ని వరప్రసాద్ రావు పాల్గొన్నారు.

మానవ వికాసానికి క్రీడలు అవసరం



ప్రజాశక్తి-బిట్రగుంట : మానవ వికాసానికి విద్యతోపాటు క్రీడలు చాలా అవసరమని మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలలో ఎన్నికైన విద్యార్థులను, జెడ్‌పిపిహెచ్‌ఎస్ బాలుర పాఠశాల పిడి నరసింహ మూర్తిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, పాఠశాల ఆధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు




ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం ఆనేమడుగు పంచాయతీ మసీదు కాలనీలో సైడ్ కాలువలో మురుగు, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడినప్పుడు రామిశెట్టి గుంట నుండి మన్నంగిదిన్నె చెరువుకు వెళ్లాల్సిన నీరు కాలనీలో ఆగిపోవడంతో, కాలువల్లోని మురికినీరు ఇళ్లలోకి చేరి, గ్రామ ప్రజల్లో విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నట్లు ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు నన్నె షహెబ్ (బాబు) తెలిపారు. ఈ సమస్యపై ఆయన విజ్ఞప్తితో, కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సైడ్ కాలువ పూడికతీయడం, జెసిబి సహాయంతో మురికి కుప్పలు, చెత్త, చెట్లను తొలగించి ట్రాక్టర్‌ల ద్వారా తరలించారు. కార్యక్రమంలో ఆనేమడుగు పంచాయతీ అధ్యక్షుడు గుడిపల్లి వెంకట్రావు, ఉపాధ్యక్షుడు కోణంకి రమణయ్య, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, కోశాధికారి వేణుబాకం వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలంలో అక్టోబర్ 18న జరగనున్న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను మండల విద్యా అధికారి ఎంఇఒలు ఎస్.కె.మహమ్మద్ రహీం, వై.చెంచులక్ష్మి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణా సామర్థ్యాలు పెంపొందించడమే ఈ సైన్స్ సంబరాల ముఖ్య ఉద్దేశమన్నారు. జెవివి మండల అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.శ్రీశైలం, కె.నాగిరెడ్డి, టి.పుల్లయ్య, ఐ.భాస్కరరావు, పి.సి. సుబ్బారావు, ఎస్. శ్రీనివాసులు పాల్గొన్నారు.


కౌలురైతుల సమస్యలను పరిష్కరించాలి



బుచ్చిలో...



నెల్లూరులో...



ముత్తుకూరులో...

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కౌలురైతులను ప్రభుత్వమే ఆదుకోవాలంటూ బుచ్చిరెడ్డిపాలెం పట్టణం తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు ముత్యాల గురునాథం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కౌలు రైతులను ఆదుకుంటామని హామీనిచ్చారని, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారిని ఆదుకోలేదని ఆయన మండిపడ్డారు. గ్రామాల్లో సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలను ఎల్‌ఇసి కార్డులను ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రూ.20వేలు అన్నదాత సుఖీభవ పథకం కులాలతో సంబంధం లేకుండా కౌలు రైతులకు కూడా వర్తింపచేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కౌలు రైతు సంఘం కార్యదర్శి విస్సా మునిస్వామి, అధ్యక్షులు పరిశీపోయిన లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు గరికపాటి సురేష్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం నూతన కౌలురైతు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందు హామీనిచ్చారని, హామీని ఇంతవరకు నెరవేర్చలేదని కౌలు రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నెల్లూరు రూరల్ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. భూమిలేని కౌలు రైతులకు పెట్టుబడి సహాయం ఒకే విడత రూ.20వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు కార్యదర్శి పి.నాగ రాజ్, అధ్యక్షులు వి.వెంకట్ రమణయ్య, అట్లా.అనిల్ కుమార్, యడవల్లి రమణయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రవి, పవన్ చాన్ భాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ ఉన్నత అధికారులకు ఈ అంశంపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు రవి మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం కౌలు రైతులకు వర్తింప చేస్తూ రూ.20వేలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధీర్ సంఘం నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో సంఘంసభ్యులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో మద్యం అక్రమాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



నిరసన తెలియజేస్తున్న వైసిపి నాయకులు

కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామగ్రామాన మద్యం దుకాణాలు, వీధి వీధికో బెల్ట్ షాపులు మద్యం ఏరులై పారుతుందని, దాంతో పాటు నకిలీ మద్యం తయారుచేసి విక్రయిస్తుండడం ప్రజలను బలిగొంటుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను హరిస్తున్న టిడిపి నేతల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో మంగళవారం నియోజకవర్గ వైసిపి నాయకులు స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఎక్సైజ్ సిఐకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి ఆధ్వర్యంలో నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమగా తయారు చేశారన్నారు. మద్యపాన ప్రియుల ఆరోగ్యానికి తూట్లు పొడిచేలా మంచినీటి కంటే ఎక్కువగా మద్యాన్ని పారించే విధంగా రాష్ట్రంలో మద్యం పాలసీని తీసుకొచ్చారని మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో మద్యం పాలసీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ రంగంలో అబ్కారీ శాఖను కొనసాగించి దఫదఫాలుగా మద్యం షాపులను నియంత్రించే చర్యలు తీసుకున్నారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని, నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని హడావిడి చేసిన కూటమి నాయకులు ఇప్పుడు బయట పడిన కల్తీ మద్యం కుటీర పరిశ్రమపై సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిట్ విచారణకు ఆదేశించామని చెప్పారని, అయితే సిట్ విచారణ కాదు సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, బూత్ కమిటీల జిల్లా అధ్యక్షులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పులంగం శంకర్ రెడ్డి, బిజిబెమేము పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వర్‌రెడ్డి, కంటాబత్తిన రఘునాథరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి, బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి దేవసహాయం, కౌన్సిలర్ కొండా స్వరూపరాణి, నియోజకవర్గ నాయకులు ఇందూరు సురేంద్ర రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవి కుమార్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



వాలంటీర్‌ను సన్మానిస్తున్న ఎంఇఒ వెంకటేశ్వర్లు

స్కూల్ వలంటీర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం పాఠశాలను సందర్శించి వాలంటీర్ షేక్ అఫ్రిన్ ఫాతిమా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారు ఎఫ్ఎ-2 పరీక్షలను పరిశీలించి 10వ తరగతిలో నూటికి నూరుశాతం ఫలితాలతో ఉత్తమ మార్కులు సాధించడం ఎలా అనే దానిపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనంను పరిశీలిస్తూ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. పాఠశాలలో ఇంతకుముందు సాంఘిక శాస్త్ర విషయ పోస్ట్ లేనందున స్వచ్ఛందంగా పాఠశాలలో విద్యార్థులకు సాంఘిక శాస్త్రం బోధించిన వాలింటర్ షేక్ అఫ్రిన్ ఫాతిమాను మండల విద్యాశాఖ అధికారి, ప్రధాన ఉపాధ్యాయులు షేక్ హసీనా పాఠశాల సిబ్బంది పాఠశాలకు ఆమె చేసిన సేవలను కొనియాడి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం పాఠశాలను సందర్శించి 1, 2 తరగతుల విద్యార్థులు అసెస్మెంట్ బుక్లెట్స్ జాగ్రత్తగా నింపే విధంగా వారికి తగు సూచనలు చేసి దగ్గర ఉండి పూరింప చేయలని తెలిపారు. అంతేకాకుండా పరీక్షల అనంతరం వీలైనంత త్వరగా అస్సెస్మెంట్ బుక్లెట్స్‌ను కరెక్షన్ చేసి మార్కులు ఆన్లైన్‌లో నమోదు చేయవలెనని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ హసీనా, ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు

2025 డిఎస్‌సి ద్వారా నూతనంగా నియమితులైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మంగళవారం యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వరికుంటపాడు మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా బాధ్యులు రావెళ్ల నాగార్జున మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో నిరంతరంగా శ్రమించి నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులందరికీ యుటిఎఫ్ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని ఉద్యోగ, సామాజిక పరంగా ఎటువంటి సమస్యలు ఎదురైనా మీకు యుటిఎఫ్ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వి వి సుబ్రహ్మణ్యం, మండల బాధ్యులు కె.రవీంద్ర, శ్రీహరి, చలపతిరావు, మధు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, రాజేశ్వరరావు, జి.పి.నరసింహారావు తదితరులున్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉండాలని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల పనితీరు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అందులో భాగంగా ఎరువుల అందుబాటుపై ఎంపిటిసి శశిధర్‌రెడ్డి ప్రశ్నించారు. నార్లు పోసుకున్న ఎరువులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీనిచ్చారు. అనంతరం ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కారణంగా గ్రామీణ స్థాయిలో పారిశుధ్యం నీటి నిల్వలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

వ్యాధులు వ్యాపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలలకు 50వేల లోపు పనులు ఏమైనా మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామస్థాయిలో ఎలాంటి అవసరాలు ఉన్న చెబితే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పనులు చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. సమావేశంలో జెడ్‌పిటిసి లక్ష్మీ ప్రసన్న, ఎంపిడిఒ రఫీఖాన్, తహశీల్దార్ పద్మజ, డిప్యూటీ ఎంపిడిఒ భువనేశ్వరి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గూగుల్ క్లౌడ్ సంస్థ రాకతో అభివృద్ధి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి గూగుల్ క్లౌడ్ సంస్థ రాక మైలురాయిగా నిలుస్తుందని కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. గత 12 నెలలుగా లోకేష్ చేసిన కృషి ఫలితంగా రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు 2లక్షల ఉద్యోగాలను సృష్టించే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం చారిత్రాత్మక విజయమన్నారు. దేశంలోనే తొలిసారి 15 బిలియన్ డాలర్ల ఎఫ్ఐ పెట్టుబడులు సాధించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రాక టెక్ రంగానికి గేమ్ చేంజర్‌గా మారినట్లే, విశాఖలో గూగుల్ క్లౌడ్ రాక రాష్ట్ర భవిష్యత్తు రూపురేఖలను మార్చబోతుందని ఎంఎల్‌ఎ స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద ఎఐ హబ్, డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. దాని ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు బలోపేతం అవుతాయన్నారు. సముద్రగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ వేగం పెరిగి, విశాఖఅంతర్జాతీయ డిజిటల్ కనెక్టివిటీ హబ్‌గా మారనుందని చెప్పారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్న వేళ, వైసీపీ నేతలు ఈ అభివృద్ధికి అడ్డు పడి, గూగుల్ సంస్థకు భూములు ఇవ్వకుండా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అని ఎంఎల్‌ఎ విమర్శించారు. గూగుల్ ఎఐ హబ్ రాకతో విశాఖ 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి 'సిటీ ఆఫ్ డిజిటల్ డెస్టినీ'గా మారనుందని, ఈ ఒప్పందం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకొన్నట్లు సిఐ గంగాధర్ మంగళవారం తెలిపారు. తమకు రాబడిన ముందస్తు సమాచారంతో దాడులు చేశామని, ఆరుగురు వ్యక్తులను, నాలుగు సెల్ ఫోన్లు, రూ.41,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఆయనవెంట ఎస్ఐలు జిలానీ, శ్రీనివాసులరెడ్డి, కానిస్టేబుళ్లు ఉన్నారు.



గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి సుపరిచితులు, కావలి పోస్టల్ డిపార్ట్మెంట్‌లో దీర్ఘకాలం సేవలందించి, హెడ్ పోస్ట్‌మాస్టర్‌గా రిటైర్డ్ అయిన బోగిరి ప్రభాకర్ రావు ధర్మపత్ని బోగిరి సరోజనమ్మ 78వ జయంతి సందర్భంగా మంగళవారం కావలి మండలం ఆముదాలదిన్నె గిరిజన కాలనీలో నిరు పేదలకు దుప్పట్లు, స్వీట్స్, ఫ్రూట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బోగిరి సరోజనమ్మ కుమారుడు బోగిరి మోజెస్ పాల్ డిఎస్‌పిగా పనిచేస్తున్న వారి చేతుల మీదగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మద్దూరుపాడు గ్రామం మాజీ సర్పంచ్ ఆర్.బాలకృష్ణ, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాల కొండా రెడ్డి కలసి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని భోగిరి సరోజనమ్మని జ్ఞాపకం చేసుకొని వారికి ఘనంగా నివాళులర్పించారు.

ఆదాయ వనరుల పెంపుదలపై శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆదాయ వనరుల పెంపుదలపై గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఒ కార్యాలయంలో రెండురోజులు శిక్షణ కార్యక్రమంను మంగళవారం ప్రారంభించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు మండల పరిషత్ అధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామపంచాయతీలు అభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న నిధులను వినియోగించడమే కాకుండా గ్రామపంచాయతీకి రావలసిన పన్ను వసూళ్లను నూరుశాతం వసూళ్లను సాధించి పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, కార్యాలయ ఎఒ, పంచాయతీ కార్యదర్శులు నరసింహులు, మొహిసీన్, డిజిటల్ అసిస్టెంట్ సతీష్ శిక్షణను నిర్వహించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధ్యక్షురాలు బోయిళ్ళ పద్మజారెడ్డి అధ్యక్షతన ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు రెండ్రోజుల పాటు ఓఎస్ఆర్ పైన అనగా సొంత ఆదాయం వనరులు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణలో మొదటిరోజు ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీలో ఏ విధంగా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని, పన్నులు పన్నేతరాల గురించి తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ మునిరత్నం, పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎ.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ కెరియర్ సాధించాలంటే కృషి పట్టుదలతో కష్టపడి వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఒక ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తే వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకొని, వాటిని సాధించుకునేందుకు 21 రోజులు వారు ఎంచుకున్న లక్ష్యాన్ని పేపర్‌పై రాసి పదేపదే చదువుకుంటే వారు అనుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అక్షయ మహిళా యువజన సంఘం ప్రెసిడెంట్ బాలశైలజ, జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ప్లస్ ఉపాధ్యాయురాలు ఎస్.శివ పార్వతి, మహీంద్రా రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎండి గయాజ్ అహ్మద్, బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయాలకు ఆరుగురుకి అనుమతి

ప్రజాశక్తి-ముత్తుకూరు: దీపావళి పండుగనాడు మండలంలో టపాసులు అమ్మకాలు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురికి మాత్రమే తాత్కాలిక అనుమతులు మంజూరు చేసి ఉందని కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవి నాయక్ వెల్లడించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో సిఐ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బాణసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా మట్టి, నీరు నిల్వ చేసుకోవాలని లైసెన్స్ దారులకు సూచించారు. సమావేశంలో ఎస్ఐ జేపీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తమ్మిరెడ్డి రేవతి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె సిఐటీయు మండల కార్యదర్శి మారుబోయిన రాజాతో కలసి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకి వేతనాలు పెంచాలని, కనీస వేతనం రూ.10 వేలు చెల్లించాలని, ప్రతినెలా 5వ తేదీ లోపు జీతాలు, బిల్లులు ఇవ్వాలని తెలిపారు.

ఉపాధి పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం: జిల్లా నిరుద్యోగ ఎస్సి యువతీ, యువకులకు సేవా సహకార సంఘం కార్యక్రమాల అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్యనిర్వహక సంచాలకులు కే. శోభారాణి మాట్లాడారు. వి సి అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ ఎస్ సి సి ఎఫ్ సి లిమిటెడ్ అమరావతి వారి ఆదేశాల మేరకు ఎస్సీ యువతీ, యువకులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పొందే పథకాలు లబ్ధి పొందే లాగున కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి నెలా మొదటి మూడవ బుధవారం బ్యాంకర్స్ ఎస్సీ యువత సంబంధిత శాఖల అధికారాలతో ఎస్సి కార్పొరేషన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని చెప్పారు.

ఇంటింటి చెత్త సేకరణ

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని మోడేగుంట ఐవిఆర్ఎస్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఇంటింటి చెత్త సేకరణ (గార్బేజ్ కలెక్షన్) కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నెల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య పాల్గొన్నారు.

వేగంగా వెళ్లే వాహనాలకు చలానాలు

ప్రజాశక్తి-సంగం: సంగంలోని జాతీయ రహదారిపై సీఐ వేమారెడ్డి, ఎస్సై రాజేష్ నెల్లూరు నుండి తీసుకొచ్చిన స్పీడ్ గన్‌ను వినియోగించి అధిక స్పీడ్‌తో వెళ్లే వాహనాలను గుర్తించారు. వేగంగా వెళ్ళే వాహనాలపై చలానాలు విధిం చారు. ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్ణయించిన వేగం కంటే అధిక వేగంతో వెళ్లే వారిపై రూ.2వేల చలానా విధిస్తామని హెచ్చరించారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కావలి: రూరల్ ఎస్.ఐ. బాజిబాబు, వారి సిబ్బందితో కలిసి మంగళవారం కావలి మండలం, ముసునూరు సమీపంలోని ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిపై రైడ్ చేసి9 మంది వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుండి రూ.18,400 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందేలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే తెలియపరచాలని కావలి రూరల్ సి.ఐ. జి.రాజేశ్వరరావు ప్రకటనలో కోరారు.

జీవన ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పాటూరు గ్రామంలో రైతులకు జీవన ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సమన్వయకర్త డాక్టర్ జి. లలిత శివ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి. సుమతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులు పంటల మధ్య విరామ



అవగాహన కల్పిస్తున్న దృశం

సమయంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు వ్యయాలు తగ్గుతాయని వివరించారు.ఆమె మాట్లాడుతూ, "సేంద్రియ ఎరువుల వినియోగం తగ్గిపోవడంతో నేల జీవం క్రమంగా నశిస్తోంది. దీనివల్ల పంటల ఉత్పాదక శక్తి తగ్గిపోతోంది. రసాయన ఎరువుల మోతాదు పెరగడం వల్ల సూక్ష్మపోషకాల లోపాలుఅధిక మవుతున్నాయి. జీవన ఎరువుల వినియోగం ద్వారా నేల సారాన్ని పునరుద్ధరించవచ్చు," అని తెలిపారు. నెల్లూరు జీవ నియంత్రణ ప్రయోగశాల, తిరుపతి వ్యవసాయ పరిశోధనా స్థానంలో లభించే జీవన ఎరువులను వినియోగించడం ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని 25 శాతం వరకు తగ్గించుకోవచ్చని సూచించారు.కోవూరు మండల సహాయ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు జి. అనిత వ్యవసాయ అధికారి టి. రజనీ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. కె. కిరణ్ కుమార్ రెడ్డి, డా. డి. విజయ్ కుమార్ నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కౌశల్ ప్రతిభాన్వేషణ పోటీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలైన కౌశల్ 2025 షెడ్యూల్ ను భారతీయ విజ్ఞాన మండలి విడుదల చేసిందని జిల్లా విద్యా శాఖ అధి కారి డాక్టర్ ఆర్. బాలాజీ రావు తెలిపారు. మంగళవారం అయన తన కార్యాలయంలో సైన్స్ ఉపాధ్యాయులతో కలసి కౌశల్ ప్రతిభా అన్వేషణ పోటీల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలుంటాయని డిఇఒ చెప్పారు. రీల్ పోటీ పదవ తరగతి విద్యార్థులకు 9, 8 తరగతులకు పోస్టర్ ప్రజెంటేషన్ ఉంటాయన్నారు. ఇందుకుగాను ఎస్సీఈఆర్టీ అక్టోబర్ వరకు నిర్దేశించిన సిలబస్ లో ని అంశాలను విద్యార్థులు చక్కగా చదవాలని డిఈఓ బాలాజీ రావు సూచించారు. పాఠశాల స్థాయిలో పోటీలు ఆన్లైన్లో జరుగుతాయని తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రతి విభాగం నుంచి అత్యుత్తమ ప్రతిభ చూపిన 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఆన్లైన్ పో టీల ద్వారానే ప్రతి విభాగము నుంచి ఇద్దరు చొప్పున మొత్తం ఆరు మంది రాష్ట్రస్థాయిలో పాల్గొంటా రని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కౌశల్ సమన్వయకర్త భక్తవత్సల బాబు నాయుడు, అదనపు సమన్వయకర్త హరిబాబు, జిల్లా సైన్స్ అధికారి శివ, సైన్స్ ఉపాధ్యా యులు శ్రీనివాసులు రెడ్డి, విజయ, ప్రసూన, విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



ప్రజాశక్తి-కోవూరు

జిల్లా కేంద్రంలోని ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన అండర్19 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో కోవూరు ప్రాంతానికి చెందిన ఎస్.ఆర్. సీఈసీ విద్యార్థి ఎం. పూర్ణ ప్రకాశ్ ప్రతిభ కనబరచి, అందరి ప్రశంసలు అందుకు న్నాడు. తన క్రీడా నైపుణ్యంతో ముందంజలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా టి.ఎన్.సి. కళాశాల ప్రిన్సిపల్ సికిందర్ విద్యార్థి పూర్ణ ప్రకాశ్‌ను అభినందిస్తూ, "ఇలాంటి యువ ప్రతిభావంతులు క్రీడా రంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తాయి. రాష్ట్ర స్థాయిలోనూ విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకు రావా లని ఆశిస్తున్నాం" అన్నారు.కళాశాల ఇన్‌ఛార్జ్ పీడీ డా. ఎం. శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ జుంజు శ్రీనివాసులు విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల అధ్యాపకులు, సహ విద్యార్థులు కూడా పూర్ణ ప్రకాశ్‌ను అభినందిస్తూ పూలమాలలు వేసి సత్కరించారు.

'ఇఎస్ఐ'తో ప్రయోజనాలు

పజాశక్తి-నెల్లూరు : ఉద్యోగుల రాష్ట్ర భీమా (ఇఎస్ఐ) అర్హులైన కార్మికులకు అవసరమైన సామాజిక భద్రతా ప్రయోజనాలు లభిస్తాయని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సీనియర్ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో యజమానులు, ఉద్యోగుల నమోదు ప్రోత్సాహం కోసం) బ్యానర్ కింద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ బిఎస్ఎస్ఎస్ దత్తాత్రేయ, అసిస్టెంట్ డైరెక్టర్ కె.రాము , నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ జి. శివాజీ లు మాట్లాడుతూ ఈ పథకం కింద సకాలంలో నమోదు చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించడానికి అధికారులు వివిధ రంగాలకు చెందిన ముఖ్య వాటాదాం^లకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అధికారులు హోటల్స్ అసోసియేషన్, స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు, అనేక ఇతర ప్రముఖ యజమానుల సంఘాల ప్రతినిధులతో పాల్గొన్నారు.

ఆడపిల్లల పుట్టక అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజంలో ఆడపిల్లల పుట్టుక చాలా అవసరమని, ఆడపిల్లని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి సుజాత పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవ్ ది గర్ల్ చైల్డ్ (ఆడపిల్లల్ని రక్షిద్దాం) క్యాంపెయిన్ లో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రైతు బజార్ లోనే పట్టణ ఆరోగ్య కేంద్రం నుంచి నవాపేట, స్టోన్స్ హౌస్ పేట ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి సుజాత ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ఆడపిల్ల పుట్టుక ఆవశ్యకతపై, లింగ వివక్షత నిర్మూలనపై పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలకి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిఎల్ఎటిఒ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, డిఐఓ డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డిపిఎమ్ఓ డాక్టర్ ఎం రమేష్, డి ఎం ఓ హుస్సేన్ అమ్మ, డెమో కే కనకరత్నం, డాక్టర్ మిస్బా సుల్తానా, డిప్యూటిహెచ్ఈవో ఏ వెంకటేష్, హెల్త్ సూపర్వైజర్ కరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : దీపావళి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరేంద్రబాబు హెచ్చరించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అటు టపాసులు విక్రయించే వారికి, కాల్చేవారికి షాక్ ఇచ్చారు. దీపావళి సందర్భంగా రాత్రి 8 గంటల నుంచి 10 వరకే క్రాకర్స్ కాల్చాలని ఉత్తర్వులు జారీ చేశారు. భారీ శబ్దంతో పేలే టపాసులను కాల్చడంపై నిషేధం విధిస్తున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం 55 డెసిబెల్స్‌కు మించి శబ్దం చేసే క్రాకర్స్ కాల్చొద్దని హెచ్చరించారు. .. సమా వేశంలో ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని బాలాజీ నగర్ ఆరవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో టపాసాల దుకాణాలు నిబంధనలకు వ్యతిరేకంగా షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని 6వ నగర పోలీసు స్టేషన్ సిఐ సాంబశివరావు తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. బాణ సంచా దుకాణాల ఏర్పాటులో నిర్దేశించిన నిబంధ నాలను కచ్చితంగా పాటించాలన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కోవూరు : లారీ యార్డు సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. శ్యామ్ అనే పెయింటర్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికుల కథనం మేరకు.. నెల్లూరు వైపు నుండి రాజుపాలెం వైపు మోపెడ్ స్కూటర్‌పై వెళ్తున్న శ్యామ్‌ను ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొట్టి వేగంగా వెళ్లిపోయింది. శ్యామ్ ముళ్ల చెట్లలో పడిపోవ డంతో ఎక్కువసేపు ఎవరికీ కనిపించలేదు.తరువాత అటుగా వెళ్తున్న ఒక ఆటో డ్రైవర్ రోడ్డుపక్కన పడి ఉన్న మోపెడ్‌ను గమనించి పరిసరాలను పరిశీలించగా చెట్ల మధ్యలో తీవ్ర గాయాలతో పడివున్న శ్యామ్‌ను గుర్తించాడు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చాడు .అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను పూర్తిగా అపస్మారక స్థితిలో ఉన్నట్లు ఆటో డ్రైవర్ తెలిపాడు.గాయపడిన వ్యక్తి ఇందుకూరు పేట గంగపట్నం గ్రామానికి చెందినవాడిగా స్థానికులు గుర్తించారు. పోలీసులు ఘట నపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు

: మండల పరిధిలోని వేంపాడు పంచాయతీ వెంగమాంబ పురం ఎస్సి కాలనీలో టిడిపి కార్యకర్త మెడబలిమి వెంకటగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల టిడిపి కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు, నాయకులు తాతపూడి లాభాన్, నూతలపాటి బాల వెంగయ్య, నూతలపాటి వెంకట నారాయణ, చేవూరి సుకుమార్, షేక్ మాలకొండ రాయుడు, బసవయ్య, భాస్కర్, శ్రీను, మాలకొండయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రా మధుసూదన్ రావు రూ.5వేలు, చంద్రా వెంకయ్య రూ.5వేలు, మానం కొండలరావు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. వెంకటగిరి కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా టిడిపి అండగా ఉంటుందని హామీనిచ్చారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ షాలేట్ ఓన్ సోర్స్ రెవెన్యూపై సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో సొంతంగా ఆదాయ వనరులు రాబట్టడం ఎలా అనేదానిపై వారికి శిక్షణ ఇచ్చారు. పంచాయతీలలో ఆదాయ వనరులు పెంచేవిధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.